క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన లక్ష్మీపూర్ గ్రామస్తులు

లక్సెట్టిపేట: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సుమారు 10మంది శనివారం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో నరేష్, కిషన్, శేఖర్, శ్రీనివాస్, రాజేష్, శ్రీధర్, వినయ్, శ్రీనివాస్, గురువయ్య, గంగాధర్, సాయికుమార్ ఉన్నారు.

జాబ్‌మేళా

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో ఈ నెల 29న మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక వెంకటరమణ తెలిపారు. ఏపీ బయోఫెర్టిలైజర్ కంపెనీలో 52ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు 45, ఫీల్డ్ డెవలప్‌మెంట్ అధికారులు 04, హెచ్‌ఆర్‌లు 02, ఆఫీస్‌బాయ్ 01పోస్టుల కోసం ఆసక్తి, అర్హత గలవారు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లకు డిగ్రీ, డిప్లొమా, ఫీల్డ్‌డెవలప్‌మెంట్ అధికారికి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ ఉండాలని, హెచ్‌ఆర్ పోస్టు కోసం ఎంబీఏ, ఆఫీస్‌బాయ్ ఎస్సెస్సీ అర్హత కలిగి ఉండాలన్నారు. అన్ని పోస్టులకు వయస్సు 18–40ఏళ్ల లోపు వారు అర్హులన్నారు.

నేడు స్పాట్ అడ్మిషన్

బెల్లంపల్లిరూరల్: స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఎంఈసీ గ్రూప్‌లో ఖాళీగా ఉన్న సీట్లకు ఆదివారం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప ప్రకటనలో తెలిపారు. 2023విద్యా సంవత్సరంలో పదో తరగతిలో రెగ్యులర్, సప్లిమెంటరీలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థినులు ఉదయం 9:30గంటలకు కళాశాలలో ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జిల్లా కార్యదర్శిగా హేమంత్

మందమర్రిరూరల్: వైఎస్సార్‌టీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా మందమర్రికి చెందిన హేమంత్‌ను నియమిస్తూ యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు అజీముద్దీన్ నియామకపత్రం అందజేశారు. మందమర్రిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ప్రభుదేవ్, రాజేంద్రప్రసాద్, కవి రాజ్, జావీద్ పాషా, తదితరులు ఉన్నారు.

వినతిపత్రం అందజేత

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీలోని 31వ వార్డులో గత మున్సిపల్ భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అందులో ఉన్న బావిని మూసేశారని, కబ్జా నుంచి కాపాడాలని ఆ వార్డు కౌన్సిలర్ సురేశ్ బల్లువా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

సమీక్ష సమావేశం

మందమర్రిరూరల్: మండలంలోని సండ్రోన్‌పల్లిలో బీజేపీ మండలస్థాయి నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించగా, సమావేశానికి బెంగుళూర్ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు కేశవప్రసాద్ హాజరయ్యారు. నియోజకవర్గంలో పార్టీ నిర్మాణం క్షేత్ర స్థాయిలో జరగాలని పలు సూచనలు చేశారు. బీజేపీ గెలుపే లక్ష్యంగా, పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ రమేష్, మాజీ ఎమ్మెల్యే సంజీవరావు, నాయకులు దీక్షితులు, ఆరుముల్ల పోశం, మల్యాల రాయమల్లు, దొండ సంపత్ తదితరులు ఉన్నారు.

గిరాఖీ సందడి

సండే స్పెషల్



మంచిర్యాలలో రాఖీలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

- జిల్లాలో వెలిసిన రాఖీ దుకాణాలు
- కొనుగోళ్లతో కళకళలాడుతున్న దుకాణాలు
- వెరైటీ రాఖీలతో ఆకట్టుకుంటున్న షాపులు

మంచిర్యాలటౌన్: రక్షాబంధన్ పండగ సందడి జిల్లాలో అప్పుడే మొదలైంది. అనుబంధాలకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చే హిందూ సంస్కృతిలో రక్షాబంధన్‌కు విశిష్టమైన స్థానం ఉంది. ఏటా శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా రాఖీ పండుగను సోదరీ, సోదరుల అనురాగానికి చిహ్నంగా జరుపుకుంటారు. బాలికలు, యువతులు, మహిళలు అంతా రక్షాబంధన్ వేడుకను నిర్వహించేందుకు వారం రోజుల ముందు నుంచే ఆడపడుచులు ఉత్సాహంగా రాఖీలు కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. వివిధ ఆకృతుల్లో కనువిందు చేస్తున్న రాఖీలకు గిరాకీ బాగా పెరిగింది. హోల్‌సేల్, రిటైల్ దుకాణాల్లో కళ్లు చెదిరే డిజైన్లతో ఉన్న రాఖీలను అమ్ముతున్నారు. ఒక్కో రాఖీ రూ.10నుంచి రూ.500 వరకు ఉన్నాయి. వెండి రాఖీలు, ప్లాస్టిక్ రాఖీలు, చిన్న పిల్లలను ఆకర్షించేందుకు చోటా భీమ్, బాల్ గణేష్, డోరిమాన్, చింట్యాన్, టామ్ అండ్ జెర్రీలతో పాటు, కారు, బైక్, సైకిల్ బొమ్మలతో కూడినవి, విమానం, ఇటీవల ఇస్రో వారు పంపిన చంద్రయాన్ రూపంలో ఉండే రాకెట్‌లు సైతం మార్కెట్లోకి వచ్చాయి. వీటితో పాటు బహుమతులను కొనేందుకు ప్రజలు దుకాణాలకు చేరుకోవడంతో, మార్కెట్లో సందడి నెలకొంది.



వివిధ రకాల రాఖీలు





చాలా బాగున్నాయి



ఏటా రాఖీ పండుగ వచ్చిందంటే చాలు పది రోజుల ముందు నుంచే మార్కెట్లోకి వచ్చే వెరైటీ రాఖీలన్నింటినీ చూసి, బాగా నచ్చితే వెంటనే కొనుగోలు చేస్తా. ఈ ఏడాది చాలా రకాల వెరైటీలు మార్కెట్లో కనిపిస్తున్నాయి. ఏది కొందామన్నా, అంతకంటే బాగున్నది మరోటి ఉంటుందేమోనని ఆశగా చూడాల్సి వస్తుంది. రాఖీ కొనేందుకు ఒక్క రోజు సమయం సరిపోదు. అందుకే ఇప్పటికే మూడుసార్లు మార్కెట్లోకి వచ్చి, రాఖీలను చూశాను.

– మానస, మంచిర్యాల

గిరాకీ బాగుంది



ఏటా వెరైటీ రాఖీలు మార్కెట్లోకి వస్తున్నాయి. ఎన్ని కొత్తరకం రాఖీలు వచ్చినా, అంతే డిమాండ్ వాటికి పెరుగుతుంది. డిజైన్లను బట్టి ధరలు ఉంటున్నాయి. రూ.10నుంచి రూ.400కి పైగా ఉన్న రాఖీలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. రాఖీలతో పాటు, కొందరు గిఫ్ట్ ప్యాకెట్లు కొనుగోలు చేస్తున్నారు. ఏటా రాఖీ పండుగకు పది రోజుల ముందు నుంచే కొనుగోళ్లు పెరుగుతుంటాయి. సెలవు రోజులో, సాయంత్రం సమయంలో చిన్నారులు, పెద్దలు, యువతులు రాఖీలు కొనేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

– ఎస్. నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర ఫ్యాన్సీ షాప్ యజమాని, మంచిర్యాల

రకరకాల రాఖీలు..



గతంలో చిన్నపాటి పరిమాణంలో దూది, ప్లాస్టిక్‌తో తయారు చేసిన హంస, స్వస్తిక్, నెమలి ఈకలు, నాణేలు, నోట్ల రూపాల్లో రాఖీలను తయారు చేసేవారు. ఇప్పుడు రకరకాల డిజైన్లతో మార్కెట్లో రాఖీలు దర్శనమిస్తున్నాయి. ప్రత్యేక కిట్‌లతో కూడిన రాఖీలు ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్నాయి. ఇతర దేశాలకు, దూర ప్రాంతాలకు రాఖీ కిట్‌లను ఎక్కువగా పంపుతుండడం సంప్రదాయంగా కొనసాగుతుంది. ఈ కిట్‌లలో రెండు రాఖీలు, కుంకుమ బొట్టు, పసుపు, అక్షింతలు, చాక్లెట్, జీడిపప్పులు ఉంటాయి. వెండి కోటెడ్ మంగళహారతి పళ్లెం రూపంలో కూడా ఉన్నాయి. ఇతర ప్రాంతాల్లో ఉండే తమ సోదరులకు పంపించేందుకు వీటిని చాలామంది కొనుగోలు చేస్తారు. ఈ కిట్ ధర రూ.300 నుంచి రూ.1000వరకు ఉంటుంది. వినియోగదారులను ఆకట్టుకునేందుకు ఆకర్షణీయమైన రాఖీలను హైదరాబాద్, బెంగళూర్, మహారాష్ట్ర, పూణె, రాజస్థాన్ ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. ఏటా మంచిర్యాల పట్టణంలో రాఖీలు కొనేవారి సంఖ్య పెరుగుతుండగా, మార్కెట్ ఏరియాలో రాఖీలను అమ్మేందుకు ప్రత్యేక దుకాణాలు ఏటా వెలుస్తున్నాయి.

ఉల్లాసంగా గడిపేందుకే పార్కులు

- కలెక్టర్ బాదావత్ సంతోశ్



పార్కు ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

మంచిర్యాలటౌన్: పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆహ్లాదాన్ని అందించి ఉల్లాసంగా గడిపేందుకు పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ బాదావత్ సంతోశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ కాలనీలో ఏషియన్ పార్కును శనివారం కలెక్టర్, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుతో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ సంతోశ్, ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడారు. రూ.50లక్షలతో పార్కును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ ఇంజనీర్ మధుకర్, ఏఈ రాజేందర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

దోమల మందు పిచికారీ

లక్సెట్టిపేట: స్థానిక ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో వెంకట్రావుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం దోమల మందు పిచికారీ చేపించారు. అనంతరం విద్యార్థుల పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.

వైద్య శిబిరం వినియోగించుకోవాలి

జన్నారం: విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షలు చేపించుకుని ఆరోగ్యంగా ఉండాలని తహసీల్దార్ వనజారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో శని వారం చిన్నారులకు, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా తహసీల్దార్ ప్రారంభించారు.

బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శిగా వరుణ్

మందమర్రిరూరల్: పట్టణంలోని దీపక్‌నగర్‌కు చెందిన అరె వరుణ్‌ను బీఎస్పీ చెన్నూర్ నియోజకవర్గ కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంపీ గుణ, నియోజకవర్గ అధ్యక్షుడు తుంగపిండి రమేష్ నియామకపత్రాన్ని అందజేశారు.

11వ వేతన ఒప్పందపు ఏరియర్స్ చెల్లించాలి

రామకృష్ణాపూర్: 11వ వేతన ఒప్పందం తాలూకు ఏరియర్స్ చెల్లించాలని కోలిండియాలో సర్క్యులర్ ఇచ్చినప్పటికీ సింగరేణిలో ఎందుకు చెల్లించటం లేదని జేఏసీ నాయకులు మండిపడ్డారు. మందమర్రి ఏరియాలోని ఆర్‌కేపీ ఓసీలో శనివారం గేట్ మీటింగ్ నిర్వహించారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించైనా కార్మికులకు రావాల్సిన బకాయిలు ఇప్పించాలన్నారు.

కోరం లేక మండల సమావేశం వాయిదా

మందమర్రిరూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరగాల్సిన మండల సమావేశానికి కోరం లేకపోవడంతో ఎంపీపీ గుర్రం మంగ సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు.

మథర్‌థెరిస్సా జయంతి

బెల్లంపల్లిరూరల్/కోటపల్లి: కోటపల్లిలోని బవన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం బుచ్చన్న ఆధ్వర్యంలో, బెల్లంపల్లిలో సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మథర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. మథర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.

కమీషన్ పెంచాలని వినతి

లక్సెట్టిపేట/దండేపల్లి: పెరిగిన స్టేషనరీ చార్జీలకు అనుగుణంగా, మీ సేవా నిర్వాహకులకు, ఇచ్చే కమీషన్ పెంచాలని లక్సెట్టిపేట, దండేపల్లి మండలాల మీసేవా నిర్వాహకులు డిమాండ్ చేశారు. దండేపల్లిలో తహసీల్దార్ సంధ్యారాణికి, లక్సెట్టిపేటలో తహసీల్దార్ రాఘవేంద్రరావుకు వినతిపత్రాలు అందించారు. మీ సేవా నిర్వాహకులు మధుకర్, శేఖర్, మల్లికార్జున్, శ్రావణ్, వినయ్, గట్టువర్మ, సురేష్, సతీష్, లక్ష్మణ్ రాజేందర్ పాల్గొన్నారు.

భీమారం పాఠశాలలో బాలసభ

భీమారం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం బాలసభ నిర్వహించారు. విద్యార్థుల్లో గల ప్రతిభను వెలికితీసేందుకు బాలసభను ఏర్పాటు చేయడం అభినందనీయమని తహసీల్దార్ విశ్వంబర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సొంతగా రచించిన కవితలతో పాటు నీతికథలు, పొడుపు కథలు, పద్యాలు వినిపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈజీఎస్ చెన్నూరు డివిజన్ ఏపీడీ సురేష్ చదువులో మెలుకువలను గురించి వివరించారు. ఇన్‌చార్జి హెడ్మాస్టర్ శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఎడారిపూలు పుస్తక పరిచయం

మంచిర్యాలఅర్బన్: జిల్లా సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం కవిసమ్మేళనం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు వామన్‌రావు తెలిపారు. కవి, రచయిత అల్లాడి శ్రీనివాస్ రచించిన ఎడారిపూలు పుస్తక పరిచయం, కథా రచనపై ఎంవీ పట్వర్ధన్ ప్రసంగం ఉంటుందన్నారు.

జిల్లెడలో వైద్య శిబిరం

వేమనపల్లి: జిల్లా వైద్యాధికారి సూచన మేరకు జిల్లెడ గ్రామపంచాయతీ కేంద్రంలో శనివారం వైద్యాధికారి రాజేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు మాత్రలు అందజేసి, చిన్నపిల్లలకు టీకాలు అందించారు. హెల్త్ సూపర్‌వైజర్ సరోజ, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీవాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

29న గురుకులంలో స్పాట్ కౌన్సెలింగ్

జైపూర్: మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 29న ఖాళీగా ఉన్న ఇంటర్మీడియేట్ సీట్లకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలభాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీలో ఎస్టీలకు 1సీటు, బైపీసీలో 2 సీట్లు ఎస్సీ, 1 ఎస్టీ, 4 సీట్లు బీసీ, ఓసీ 1సీటు, సీటీ(కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ) గ్రూప్‌లో ఎస్సీ 4సీట్లు, మైనార్టీ 1సీటు ఖాళీగా ఉన్నాయని, అర్హత కలిగిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని కోరారు.

రాష్ట్ర అభివృద్ధి చిత్రాల ఆల్బమ్ ఆవిష్కరణ

చెన్నూర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 2014నుంచి 2023వరకు ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ శాఖల్లో జరిగిన అభివృద్ధి చిత్రాలను ఫొటో ఆల్బంగా మార్చి గ్రామపంచాయతీలకు అందజేయగా శనివారం ఆస్నాద్ ఉపసర్పంచ్ శ్రీనివాస్, పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఓటరుగా నమోదు చేసుకోండి



నెన్నెలలో ఓటరు నమోదు పత్రాలు పరిశీలిస్తున్న బెల్లంపల్లి ఆర్డీఓ సురేష్

నెన్నెల/జన్నారం/లక్సెట్టిపేట: 2023 అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బెల్లంపల్లి ఆర్డీఓ సురేష్, ఉట్నూర్ ఆర్డీఓ జీవకర్, ఎన్నికల ప్రత్యేకాధికారి రాములు అన్నారు. కొత్తగా నమోదు, మార్పులు, చేర్పులు చేసుకోవాలన్నారు. ప్రత్యేక నమోదులో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సవరణలు మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని వివరించారు. ఈ నెల 27తో పాటు వచ్చే నెల 2, 3తేదీల్లో ఓటు నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారన్నారు. నెన్నెలలోని ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించారు. జన్నారం మండలంలోని పొనకల్, జన్నారం గ్రామాల్లో ఉట్నూర్ ఆర్డీవో జీవకర్, తహసీల్దార్ వనజారెడ్డిలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. లక్సెట్టిపేటలో పోలింగ్ కేంద్రాలను ఎన్నికల ప్రత్యేకాధికారి రాములు, తహసీల్దార్ రాఘవేంద్రరావుతో కలిసి పరిశీలించారు. స్థానికంగా ఉండే సిబ్బందికి, బీఎల్‌ఓలకు, తహసీల్దార్లకు అధికారులు పలు సూచనలు, సలహాలు చేశారు.



లక్సెట్టిపేట: వృక్షార్చనలో ఎమ్మెల్యే దివాకర్‌రావు



జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ రాజయ్య..



కోటపల్లి మండలం కొల్లూర్ గ్రామంలో...

ఘనంగా ‘కోటి వృక్షార్చన’

మంచిర్యాలటౌన్/మంచిర్యాలఅర్బన్/జన్నారం/రామకృష్ణాపూర్/లక్సెట్టిపేట/కోటపల్లి/మందమర్రిరూరల్/నెన్నెల/వేమనపల్లి/బెల్లంపల్లిరూరల్: ఒకే రోజు కోటి మొక్కలు నాటాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు. లక్సెట్టిపేటలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ రాజ్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. క్యాతనపల్లిలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, జన్నారంలో ఎంపీపీ సరోజన, ఎంపీడీవో అరుణరాణి, ఎంపీవో రమేశ్, జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ ఇంజనీర్ మధుకర్, టౌన్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ, ఏఈలు రాజేందర్, మధు, డీసీసీబీ డైరెక్టర్ తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సుధాకర్, నాగరాజ్, కోటపల్లిలో సర్పంచ్ రాజాగౌడ్, ఈసీ నాగేందర్, టీఏ సతీశ్, మందమర్రిలో జెడ్పీ సీఈవోనరేందర్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, నెన్నెలలో ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ శ్యామల, ఎంపీడీఓ వరలక్ష్మి, రేంజ్ అధికారి గోవింద్‌చంద్‌సర్దార్, ఎంపీఓ శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీఓ నరేష్, వేమనపల్లిలో ఎంపీపీ స్వర్ణలత, మండల కో ఆప్షన్ సభ్యుడు జాహెద్‌అలీ, సర్పంచ్ కుబిడె మధుకర్, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీఓ బాపురావు, ఎఫ్ఎస్ఓ రవికుమార్, ఎఫ్‌డీఓ పోచయ్య, ఏపీఓ సత్యప్రసాద్, ఈసీ మధు, బెల్లంపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కమిషనర్ సమ్మయ్య, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న జెడ్పీ సీఈవో నరేందర్



మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



చిత్తాపూర్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ



వేమనపల్లి: మొక్క నాటుతున్న ఎంపీపీ, ఎంపీడీఓ



నెన్నెలలో వృక్షార్చనలో అధికారులు, ప్రజాప్రతినిధులు



జైపూర్: ఏసీపీ మోహన్‌కు రాఖీ కడుతూ..



బెల్లంపల్లిరూరల్: రాఖీ కడుతున్న విద్యార్థినులు



నస్పూర్‌లో ఎస్సైకి రాఖీ కడుతున్న విద్యార్థిని

మీ భద్రత– మా బాధ్యత

- పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు
- విద్యార్థినులతో రాఖీలు కట్టించుకున్న పోలీసులు

జైపూర్/కాసిపేట/నెన్నెల/దండేపల్లి/నస్పూర్/కోటపల్లి/బెల్లంపల్లిరూరల్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/లక్సెట్టిపేట/భీమిని: రామగుండం పోలీసు కమిషనరేట్‌లో మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని ‘మీ భద్రత– మా బాధ్యత’ అనే నినాదంతో పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పలు మండల కేంద్రాల్లోని పాఠశాలల్లోని విద్యార్థులకు శనివారం సైబర్‌నేరాలు, ట్రాఫిక్‌రూల్స్, షీ టీంలపై అవగాహన కల్పించారు. విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులపై జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆన్‌లైన్ మోసాలపై తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలని, గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్‌కాల్స్‌కు సమాచారం ఇవ్వడం, ఫోన్లో గిఫ్టుల పేరుతో వచ్చే ప్రకటనలను నమ్మొద్దన్నారు. చిన్ననాటి నుంచే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవడంతో పాటు కుటుంబ సభ్యు ల భద్రతపై పిల్లలు వారివారి తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. అనంతరం విద్యార్థినులతో పోలీ స్ అధికారులు రాఖీలు కట్టించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో జైపూర్‌లో ఏసీపీ మోహన్, సీఐలు రమేశ్, నరేశ్‌కుమార్, ఎస్సైలు ఉపేందర్‌రావు, రాజేశ్, రాజవర్ధన్ పాల్గొనగా దండేపల్లిలో లక్సెట్టిపేట సీఐ కృష్ణ, ఎస్సై కుందారపు ప్రసాద్ పాల్గొన్నారు. కాసిపేటలో ఎస్సై గంగారాం, దేవాపూర్‌లో ఎస్సై ఆంజనేయులు, నెన్నెలలో ఎస్సై శ్యాంపటేల్, నస్పూర్‌లో మంచిర్యాలరూరల్ సీఐ సంజీవ్, ఎస్సైలు రవికుమార్, సంతోష్, బెల్లంపల్లిరూరల్‌లో సీఐ రాజ్‌కుమార్ గౌడ్, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో శంకరయ్య, తాళ్లగురిజాల, వన్‌టౌన్ ఎస్సైలు నరేష్, విక్టర్, కోటపల్లిలో సీఐ విద్యాసాగర్, ఎస్సై సురేశ్, భీమిని, కన్నెపల్లిలో ఎస్సైలు మహేందర్, నరేష్, జన్నారంలో రెండో ఎస్సై సర్కార్, ఏఎస్సై ముత్యం, లక్సెట్టిపేటలో సీఐ క్రిష్ణ, ఎస్సై లక్ష్మణ్,హాజీపూర్‌లో ఎస్సై నరేశ్‌కుమార్, పోలీసు, సైబర్ క్రైం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



దేవాపూర్‌లో రాఖీ కడుతున్న విద్యార్థినులు



కోటపల్లి: రాఖీ కట్టించుకుంటున్న సీఐ, ఎస్సై



దండేపల్లి: మాట్లాడుతున్న సీఐ కృష్ణ

బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

లక్సెట్టిపేట: మండలంలో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కిరణ్ అన్నారు. ఐబీ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో బీసీలకే టికెట్ ఇవ్వాలనే డిమాండ్‌తో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని ‘ఆశ’ల వినతి

కాసిపేట/మందమర్రిరూరల్/నెన్నెల: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆయా మండలాల్లోని ఆశవర్కర్లు తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్లకు, డిప్యూటీ తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. మందమర్రిలో తహసీల్దార్ చంద్రశేఖర్‌కు, కాసిపేటలో డెప్యూటీ తహసీల్దార్ మాణిక్ రావుకు, నెన్నెలలో డీటీ ప్రకాష్‌కు వినతిపత్రాలు అందజేశారు.